గొప్ప దార్శనికుడు పీవీ.నర్సింహారావు


కేయూ క్యాంపస్: పీవీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్, అధ్యాపకులు


హన్మకొండ: నివాళి అర్పిస్తున్న ప్రకాశ్, వినయ్‌భాస్కర్, నాయకులు


హన్మకొండ: పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న సీఎండీ వరుణ్‌రెడ్డి, తదితరులు

కేయూ క్యాంపస్: గొప్ప దార్శనికుడు మాజీ ప్రధాని దివంగత పీవీ.నర్సింహారావు అని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి అన్నారు. పీవీ 103వ జయంతి సందర్భంగా కాకతీయ యూనివర్సిటీలో పరిపాలన భవనం కారిడార్‌లో పీవీ చిత్రపటానికి కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ నర్సింహాచారి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి, కేయూలో పీవీ.విజ్ఞాన కేంద్రం సంచాలకులు డాక్టర్ కృష్ణయ్య, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ రమ, డాక్టర్ ఆర్.భారవీశర్మ, డాక్టర్ సోమయ్య, డాక్టర్ సంకినేని వెంకట్, అధ్యాపకులు శ్రీనివాస్, వెంకటయ్య, రమేష్, షాయిదా, మమత, వంగాల సుధాకర్, ఉద్యోగి బుర్ర సృజన పాల్గొన్నారు.

దేశం దశ, దిశ మార్చిన పీవీ

హన్మకొండ: దేశం దశ, దిశ మార్చిన మహానేత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యుడు కెప్టెన్ వొడితల లక్ష్మీకాంతరావు, బోయినపల్లి వినోద్ కుమార్‌తో కలిసి హనుమకొండ బస్టాండ్ కూడలిలోని పీవీ నరసింహారావు విగ్రహానికి వినయ్‌భాస్కర్ శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో పీవీ జయంతిని జరుపుకున్నారు. కార్యక్రమంలో టీజీపీ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి యాదవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పులి రజనీకాంత్, కుసుమ లక్ష్మీనారాయణ, మనోజ్, రాజు పాల్గొన్నారు.

సరళీకృత ఆర్థిక విధానాలు అమలు చేసిన పీవీ

హన్మకొండ: దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలను పీవీ నరసింహా రావు అమలు చేశారని ఎన్పీడీసీఎల్ సీఎండీ సీఎండీ వరుణ్‌రెడ్డి గుర్తుచేశారు. హనుమకొండ నక్కలగుట్టలోని టీజీ ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో పీవీ చిత్రపటానికి సీఎండీ, డైరెక్టర్లు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, తిరుపతి రెడ్డి, సదర్‌లాల్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.జనార్దన్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


హన్మకొండ చౌరస్తా: హనుమాన్‌నగర్‌లో..

హసన్‌పర్తిలో పీవీకి నివాళి

హసన్‌పర్తి: దివంగత మాజీ ప్రధానమంత్రి పీవీ.నర్సింహారావు జయంతిని వేడుకలు హసన్‌పర్తిలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, దేవస్థాన ధర్మకర్త వెంకటస్వామి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి, దేవస్థాన మాజీ చైర్మన్ జె.రవి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు పెద్దమ్మ నర్సింహారాములు, నాయకులు పోతరాజు ప్రభాకర్, సంతోష్ పాల్గొన్నారు.


హసన్‌పర్తిలో నివాళులర్పిస్తున్న నాయకులు

హనుమాన్‌నగర్ ఫేజ్–1లో..

హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని హనుమాన్‌నగర్ ఫేజ్ -1 కాలనీ కమిటీ ఆధ్వర్యంలో పీవీ.నరసింహారావు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాలనీ కమిటీ బాధ్యులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, మొట్ల మనోహర్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, మాదారపు ఉదయ్‌కిరణ్, రాజ్‌కుమార్, వెంకటేష్, చిర్ర శ్రవణ్, అజయ్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సీఎంతో ప్రకటన చేయిస్తాం



నయీంనగర్: సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజును సిక్స్ మెన్ కమిటీ శుక్రవారం కలిసింది. రెండు జర్నలిస్ట్ సొసైటీలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఏ సొసైటీలో లేని వర్కింగ్ జర్నలిస్టుల కోసం అనువైన స్థలం కేటాయించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డితో ఈ విషయంలో స్పష్టమైన ప్రకటన చేయిస్తామని ఎమ్మెల్యేలు మాట ఇచ్చారు. అనేక ఏళ్లుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల సొంత ఇంటిస్థలం విషయంలో సానుకూలంగా స్పందించాలని ఎమ్మెల్యేలను సిక్స్ మెన్ కమిటీ కోరింది. కార్యక్రమంలో సిక్స్ మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్.లెనిన్, కో కన్వీనర్లు వేముల నాగరాజు, బొక్క దయాసాగర్, సభ్యులు గడ్డం రాజిరెడ్డి, మస్కపురి సుధాకర్, బొల్లారం సదయ్య తదితరులు పాల్గొన్నారు.

రైస్ ఇండస్ట్రీస్‌కు తోడ్పాటు అందించాలి

హసన్‌పర్తి: రైస్‌మిల్లు ఇండస్ట్రీస్‌కు తోడ్పాటు అందించాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోరారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైస్ మిల్లర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై వరంగల్ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం కలిసి మెమొరాండం అందించనున్నట్లు చెప్పారు.

క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

ఖిలా వరంగల్: వరంగల్ రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేసేందుకు కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టు బోధించేందుకు అతిథి అధ్యాపకుడి (01) పోస్ట్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గుర్రం శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో 55శాతం మార్కులు ఎస్సీ, ఎస్టీ 50శాతం మార్కులు కలిగి ఉండి, నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హత గల వారికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. జూలై 3వ తేదీ సాయంత్రం 5గంటలలోగా దరఖాస్తులను కళాశాలలో అందజేయాలని కోరారు. జూలై 4వ తేదీ ఇంటర్వ్యూ ఉంటుందని తెలిపారు.

ఉద్యోగికి విరమణ సహజం



మామునూరు: ఉద్యోగుల పదవీ విరమణ సహజమని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనిధి శర్మ పదవీ విరమణ పొందిన సందర్భంగా పాఠశాల ఆవరణలో హెచ్‌ఎంకు శుక్రవారం వీడ్కోలు సమావేశం జరిగింది. ఎమ్మెల్యే నాగరాజు హాజరై పీటీసీ ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ, కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి, ఇనుగాల జోగిరెడ్డి, ఆర్‌టీయూ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, జిల్లా పీఆర్‌టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, పీఆర్‌టీటీ జనరల్ సెక్రటరీ జాఫర్, పీజీహెచ్‌ఎం అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజుతో కలిసి శ్రీనిధి శర్మకు మెమొంటో అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఈదుల అరుణవిక్టర్, పూర్ణచందర్, సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం




కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని కేంద్ర లైబ్రరీలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఇన్‌చార్జ్ వీసీ వాకాటి కరుణ ఆదేశాల మేరకు లైబ్రరీలో తాగునీటి వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో కేయూ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ వాసుదేవరెడ్డి, ఇంజనీర్ పొన్నాల రామయ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నర్సింహారావు, లైబ్రరీ అసిస్టెంట్లు ఇజాక్, ప్రభాకర్, తేజావత్ జావేర్, బిల్డింగ్ డివిజన్ సిబ్బంది రవిశంకర్, జితేందర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం

హన్మకొండ: హనుమకొండ జిల్లాబస్ స్టేషన్ కూడలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి కాలు విరిగింది. ప్రత్యక్ష సాక్షులు, ఆర్టీసీ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం పరకాలకు చెందిన వీరగంటి చిన్న కొమురయ్య బస్ స్టేషన్ కూడలిలో శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు దాటుతుండగా భూపాలపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అతడికి తాకింది. వెంటనే కొమురయ్య కింద పడిపోగా ఎడమకాలుపై నుంచి బస్సు చక్రాలు వెళ్లడంతో కాలు నుజ్జునుజ్జయింది. చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

సెల్‌ఫోన్ల అప్పగింత



ఖిలా వరంగల్: పోగొట్టుకున్న 9సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు పోలీసులు అందజేశారు. వరంగల్ మిల్స్ కాలనీ స్టేషన్‌లో బాధితులకు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య శుక్రవారం అప్పగించారు.

వరంగల్: ఏనుమాముల పోలీస్‌స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను బాధితులకు ఇన్‌స్పెక్టర్ పులి రమేష్ శుక్రవారం అందజేశారు. సీపీ ఆదేశాలతో కమిషనరేట్ పరిధిలో సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో సెల్‌ఫోన్లను గుర్తించిన టెక్ టీం కానిస్టేబుల్ విజయ్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై పోగుల శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కంటి వైద్య శిబిరం

కాజీపేట: కాజీపేట రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషలిటీ ఆస్పత్రి కంటి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు కె.సంగమయ్య తెలిపారు. ఈ అవకాశాన్ని పెన్షనర్లతో పాటు వారి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉద్యమకారుడికి పరామర్శ

ఖిలా వరంగల్: ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్రచికిత్స పొంది క్షేమంగా ఇంటికి చేరిన తెలంగాణ ఉద్యమ కారుడు, సామాజిక న్యాయ వేదిక జిల్లా కార్యదర్శి అచ్చ వినోద్‌కుమార్‌ను మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్, రైల్వే గేట్ తెలంగాణ ఉద్యమ కన్వీనర్ దిడ్డి నరేందర్, పెరక సంఘం జిల్లా ప్రతినిధి వడ్డె రవీందర్ శుక్రవారం పరామర్శించారు.

ముంపు ప్రాంతాల పరిశీలన

కాజీపేట: కాజీపేట పట్టణంలోని పలు ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులకు తగు సూచనలు చేశారు. 63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ ఏరియాలో చిన్నపాటి వర్షానికే ఇళ్లలోకి నీరు చేరుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటి సైడ్ డ్రెయినేజీల స్థానంలో కొత్తవి నిర్మించడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి కృషి

హసన్‌పర్తి: వడ్డెపల్లి – కేయూసీ మార్గమధ్యలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి కృషి చేస్తానని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మార్కెట్ నిర్మించాలని కోరుతూ ఎమ్మెల్యేను కాలనీవాసులు శుక్రవారం కలిశారు. నాయిని స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి సమ్మయ్యనగర్ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని మార్కెట్‌కు కేటాయించాలని ఆదేశించారు.


కాజీపేటలో ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

మేడిగడ్డను భూతద్దంలో చూపిన పార్టీలు


సమావేశంలో మాట్లాడుతున్న సుధీర్‌కుమార్

హన్మకొండ: దేశంలో నిర్మించిన టర్మినల్, టన్నెలు, వంతెనలు స్వల్ప కాలంలోనే కూలిపోతుంటే మేడిగడ్డలో జరిగిన స్వల్ప సంఘటనను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు భూతద్దంలో పెట్టి చూపించాయని వరంగల్ అర్బన్ జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్ అన్నారు. ఢిల్లీ విమానాశ్రయంలోని టర్మినల్ -1 కూలి ఒక వ్యక్తి మరణించిన ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఏమి మాట్లాడుతారని ప్రశ్నించారు. హనుమకొండ సుబేదారిలోని జెడ్పీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుధీర్‌కుమార్ మాట్లాడుతూ మేడిగడ్డలో 20వ పిల్లర్ దెబ్బతినగా మరో రెండు 19, 21వ పిల్లర్లపై ప్రభావం పడిందని వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలు ఒక్కటేనని, బీఆర్ఎస్ పార్టీని లేకుండా చేయాలని ఆ రెండు పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు వంగ రవి, మాజీ ఎంపీపీ సంగ సంపత్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

హన్మకొండ: పర్యావరణ పరిరక్షణ ప్రతీఒక్కరి బాధ్యత అని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. హనుమకొండ దీన్‌దయాల్ నగర్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక మొక్క నాటడం) కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని బుద్ధ జయంతి పార్కులో ఒక రావి చెట్టును ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాటి 'ఏక్ పేడ్ మా కే నామ్' ఉద్యమాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ వర్ధంతి ఈ నెల 23నుంచి జయంతి జులై 6 వరకు జాతీయ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ప్రతి కార్యకర్త తమ తల్లి పేరుతో ఒక్కో మొక్క నాటాలనే కార్యక్రమాన్ని బీజేపీ జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్ రెడ్డి, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, నాయకులు కొలను సంతోష్‌రెడ్డి, డి.అమర్నాథ్ రెడ్డి, కందగట్ల సత్యనారాయణ, జైపాల్ రెడ్డి, నర్మెట్ట శ్రీనివాస్, మధు, తిరుపతి రెడ్డి, శ్రీదేవి పాల్గొన్నారు.


పార్టీ కార్యాలయంలో మొక్క నాటుతున్న పద్మ

ఎల్‌జీ 'ఓలెడ్ సీ4 టీవీ' ఆవిష్కరణ


ఎల్‌జీ ఓలెడ్ సీ4 టీవీని ఆవిష్కరిస్తున్న అనిల్

హన్మకొండ: ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ నూతన ఉత్పత్తి ఓలెడ్ సీ4 టీవీని అనిల్ ఎలక్ట్రానిక్స్ అధినేత విశ్వనాథ్ అనిల్ ఆవిష్కరించారు. హనుమకొండ నక్కలగుట్టలోని అనిల్ ఎలక్ట్రానిక్స్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎల్‌జీ ఓలెడ్ సీ4ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్‌జీ వరంగల్ బ్రాంచీ మేనేజర్ కోల శ్రీధర్ మాట్లాడుతూ తమ ఉత్పత్తులు టీవీ రంగంలో సరికొత్త విప్లవాత్మక మార్పులు తీసుకువస్తాయని అని చెప్పారు. ఈ టీవీ ఏఐ ఆధారంగా పని చేస్తుందని, డాల్బీ విజన్, డాల్బీ అట్మాస్‌వాంటి ఆడియో వీడియో విభాగాల్లో సరికొత్త అనుభవాన్ని అందజేస్తుందని వివరించారు. కార్యక్రమంలో ఎల్‌జీ ఏరియా మేనేజర్ పవన్, మార్కెటింగ్ మేనేజర్ కిరణ్‌కుమార్, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించాలి

మడికొండ: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 64వ డివిజన్ మడికొండలోని టీఎన్‌జీఓఎస్ కాలనీలోని శ్రీసాయి అర్బిడ్ కాలనీలో సైడ్ డ్రెయినేజీ, రోడ్లు నిర్మించాలని కాలనీవాసులు కోరారు. ఈమేరకు అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్‌కు ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడేళ్లుగా మురుగునీటి కాల్వలు, రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మంద రమేష్, కేడల ప్రసాద్, బరిగల బాబు, కోకిల రూప, ఠాగుర్, ఇల్లందుల సుమన్, దామెర అరుణ్ పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కాకతీయ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి



హన్మకొండ / హన్మకొండ కల్చరల్: కాకతీయుల సామ్రాజ్య ఘనకీర్తిని చాటడానికి, ఓరుగల్లు వైభవాన్ని ప్రపంచంలో నాలుగు దిశలా వ్యాప్తి చేయడానికి కాకతీయుల ఉత్సవాలను నిర్వహించాలని, సమ్మక్క సారలమ్మ, వేయి స్తంభాల ఆలయ ప్రభను రానున్న తరాలకు తెలియజేందుకు ఈ ఉత్సవాలు ఎంతగానో దోహదం చేస్తాయని తెలంగాణ డ్రమెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల సదానందం అన్నారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హనుమకొండ రాంనగర్‌లోని స్వగృహంలో శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో వేలాదిమంది నాటక కళాకారులు ఉన్నారని, ఉత్సవాలు నిర్వహించడం వల్ల వారి ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం దక్కుతుందని అన్నారు. అలాగే, కాళోజీ కళాక్షేత్రంలో నాటకాలకు అనుగుణంగా వేదిక నిర్మాణంలో మార్పులు చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు వోడపల్లి చక్రపాణి, కోడూరు బాలాజీ, సీతా వెంకటేశ్వర్లు, వనపర్తి రాజేంద్రప్రసాద్, నిమ్మల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

వరంగల్: తమ సమస్యలను పరిష్కరించాలని కాకతీయ టెక్స్‌టైల్ అండ్ వీవర్స్ సంక్షేమ పొదుపు, పరపతి పరస్పర సహాయక సహకార సంఘం ప్రతినిధులు కోరారు. ఈమేరకు హనుమకొండ రాంనగర్‌లోని స్వగృహంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చేనేత సంఘాల నాయకులు చిప్ప వెంకటేశ్వర్లు, శ్రీరాములు, రంగస్వామి, భాస్కర్, దర్గాస్వామి, కె.విజయకుమార్, కూరపాటి ఐలయ్య, మామిడి రాజు, దగ్గు రవీందర్ పాల్గొన్నారు.

సీకేఎం ఆస్పత్రిలో అన్నదానం



ఎంజీఎం: శ్రీమాతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని సీకేఎం ఆస్పత్రి ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సీకేఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి.నిర్మల, ఆర్ఎంఓ డాక్టర్ శ్యామ్‌కుమార్ హాజరై కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు ముద్దసాని మల్లిక, ప్రధాన కార్యదర్శి నన్నపు సంజీవరావు, సహాయ కార్యదర్శి నీలారపు శ్రీనివాస్, బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సీబీఎస్ఈ పేరుతో స్కూళ్ల మోసం

ఖిలా వరంగల్: సీబీఎస్ఈ సిలబస్ పేరుతో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసానికి పాల్పడుతున్న ఓ ప్రైవేట్ డీజీ స్కూల్‌ను తక్షణమే సీజ్ చేయాలని ఏఐఎస్‌బీ (అఖిల భారత విద్యార్థి బ్లాక్) ఉమ్మడి జిల్లా కన్వీనర్ రోహిత్ డిమాండ్ చేశారు. వరంగల్ శివనగర్‌లోని ఓ ప్రైవేట్ డిజీ స్కూల్ ఎదుట శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం ఆడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రవీణ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఏఐఎస్‌బీ నాయకులు

సైన్స్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



కేఎంసీని ముట్టడించి నినాదాలు చేస్తున్న నాయకులు, విద్యార్థులు

ఎంజీఎం: అల్లాయిడ్ హెల్త్ సైన్స్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మెడికల్ విద్యార్థులతో కలిసి కేఎంసీని శుక్రవారం ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఆర్భాటంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపెట్టిన అల్లాయిడ్ హైల్త్ సైన్స్ కోర్సుల బోధన సిబ్బంది, ఇతర వసతులు లేక ఈవిద్యా సంవత్సరం 97శాతం మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని వాపోయారు. కోర్సు మొదలై రెండేళ్లు గడుస్తున్నా ఇంతవరకు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, స్టైఫండ్ ఇవ్వలేదని విమర్శించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి బీరెడ్డి జస్వంత్, బాధ్యులు రవికుమార్, సాయికిరణ్, ప్రశాంత్, శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో వసతులు కరువు



వినతిపత్రం అందజేస్తున నాయకులు

విద్యారణ్యపురి: జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో సరైన వసతులు కల్పించకుండా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి మాత్రం అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి రాజేష్‌నాయక్ విమర్శించారు. ఈమేరకు అధిక ఫీజులను నియంత్రించాలని కోరుతూ హనుమకొండలోని డీఐఈఓ కార్యాలయంలో అధికారికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక కమిటీ వేసి నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ టౌన్ సెక్రటరీ రాకేష్, నాయకులు రాజేష్, హోమ్‌జీ, మహేష్ పాల్గొన్నారు.

'ప్రైవేట్'లో అధిక ఫీజుల వసూలు

విద్యారణ్యపురి: రాష్ట్రంలో విద్యార్థులందరికి ఉచిత విద్యను అందించాలని టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కన్నం సునీల్ డిమాండ్ చేశారు. ఈమేరకు టీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అదాలత్, అమరవీరుల స్తూపం వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు చెల్లించలేక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉచిత బస్సుపథకం లాగే విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని సూచించారు. నిరసన కార్యక్రమంలో టీఎస్ఎఫ్ గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు మణితేజ, బాధ్యులు సాంబరాజు, సంతోష్, బన్నీ, భరత్, వంశీ, శివ, సంజయ్, హరి తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న టీఎస్ఎఫ్ నాయకులు

స్నేహితురాలిని తీసుకెళ్లేందుకు పన్నాగం

- బాలిక బంధువునని చెప్పి నమ్మించేందుకు యత్నించిన విద్యార్థి

ఖిలా వరంగల్: ఇంటిలో ఫంక్షన్ ఉందని అబద్ధపు మాటలతో తన స్నేహితురాలైన ఓ విద్యార్థినిని పాఠశాల నుంచి తీసుకెళ్లేందుకు వచ్చి మరో విద్యార్థిని అడ్డంగా దొరికిన ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రధానోపాధ్యాయురాలు మాధవి కథనం ప్రకారం.. వరంగల్ ఉర్సు కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని బురఖా వేసుకుని ఈనెల 26న సాయంత్రం 3 గంటలకు పాఠశాలకు చేరింది. తరగతి గదిలో ఉన్న 9వ తరగతి విద్యార్థిని హైదరాబాద్‌కు తీసుకెళ్తాలని బయటకు పంపించాలని హెచ్‌ఎంను అనుమతి అడిగింది. హెచ్‌ఎంపై ససేమిరా అనటంతో దుర్భాషలాడింది. ఆమెపై అనుమానం రావడంతో సదరు బాలిక తల్లిదండ్రులకు హెచ్‌ఎం మాధవి సమాచారం అందించారు. వారు వచ్చి బురఖా తొలగించగా అదే పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థినిగా గుర్తించారు. ఈక్రమంలో తనపై సదరు విద్యార్థి దుర్భాలాడిన విషయంపై హెచ్‌ఎం అదేరోజు సాయంత్రం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ జరిగిన ఘటనపై సమగ్రమైన విచారణ చేపడుతున్నట్లు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు. కాగా, బురఖా ధరించిన విద్యార్థిని తన కాళ్ల దగ్గర కూర్చొబెట్టుకుని, బురఖా తీయించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ముందు అవమానపర్చిన హెచ్‌ఎం మాధవిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను పాఠశాల మాజీ ఎస్ఎంసీ చైర్మన్ మీర్జా ఇనాయతుల్లా శుక్రవారం వినతిపత్రం అందజేశారు. వెంటనే మంత్రి కొండా సురేఖ స్పందించి ఈ ఘటనపై విచారణ చేపట్టి చర్య తీసుకోవాలని కలెక్టర్, డీఈఓను ఆదేశించారు. కాగా, ఉన్నతాధికారులకు నివేదిక అందించినట్లు తెలిసింది.

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎల్. రాకేష్ వర్మ (SR) : 9885438059 (హన్మకొండ)
కె. సుధాకర్ (ACO) : 9177258410 (హన్మకొండ)
పి.చంద్రశేఖర్ (ACO) : 8074606274 (వరంగల్)
జి. రవియాదవ్ (ACO) : 9032782191 (కాజీపేట)